## వరిపంటకు వచ్చే తెగుళ్ళపై రైతులు ఆందోళన చెందవద్దు

**- జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి**

**హుజూర్ నగర్ మార్చి12 (ఆంధ్రప్రభ) :** హుజూర్ నగర్ పట్టణంలో బుధవారం వ్యవసాయ శాఖ అధికారులు వరిపంట పొలాలను రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్బంగా జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి రైతులతో మాట్లాడుతూ.. పంటలను ఆశించిన పురుగులకు, తెగుళ్లను పరిశీలించి తగు సూచనలు చేసారు. వరిపంటలపై వచ్చే కాండంతొలచు పురుగులు, అగ్గితెగులు, సుడిదోమ వంటి రోగాలపై రైతులు ఆందోళన చెందవద్దని, వాటి నివారణకు ఏమేమి మందులు పిచికారీ చేయాలో వివరించి అవగాహణ కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి స్వర్ణ వ్యవసాయ విస్తరణ అధికారి ముస్తఫా, ప్రణయ్, రైతులు పాల్గొన్నారు.



పంట పొలాలు పరిశీలిస్తున్న అధికారులు

## ఫలించిన అఖిలపక్ష నేతల ఆందోళన

**- దిగొచ్చిన టోల్ గేట్ యాజమాన్యం**
**- టోల్ రుసుం మినహాయింపుకు ఒప్పందం**



టోల్ రుసుం మినహాయింపు కోరుతూ చిల్లేపల్లి వద్ద రాస్తారోకో నిర్వహిస్తున్న అఖిలపక్ష నేతలు

**నేరేడుచర్ల మార్చి 12 (ఆంధ్రప్రభ) :** కోదాడ మిర్యాలగూడ రహదారిలో చిల్లేపల్లి గ్రామ శివారులో ఏర్పాటు చేసిన టోల్ గేట్ యాజమాన్యం ఎట్టకేలకు దిగొచ్చింది. నేరేడుచర్ల పట్టణ ప్రజల వాహనాలకు టోల్ రుసుము నుండి మినహాయింపు ఇవ్వాలని గత కొంతకాలంగా చేస్తున్న డిమాండ్ ఫలించింది. బుధవారం అఖిలపక్షాల నేతలు చిల్లేపల్లి వద్ద రాస్తారోకో చేపట్టి సుమారు గంటన్నర సేపు రోడ్డుపై బైఠాయించి ట్రాఫిక్ స్తంభింప చేశారు. దీంతో టోల్ గేట్ మేనేజర్ ఇబ్రహీం రాస్తారోకో చేస్తున్న నేతల వద్దకు వచ్చి నేరేడుచర్ల పట్టణ ప్రజలకు టోల్ రుసుము నుండి మినహాయింపు ఇస్తానని ఒప్పందం కుదుర్చుకోవడంతో రాస్తారోకో విరమించారు. భద్రాచలం నుండి జడ్చర్ల వరకు 167 నెంబర్ జాతీయ రహదారి ని నిర్మించారు. గత ఫిబ్రవరి నెల 7న చిల్లేపల్లి మూసీ నది అవతల వైపు ఆలగడప శివారులో టోల్ గేట్ ఏర్పాటు చేసి వచ్చి వెళ్లే వాహన దారుల నుండి టోల్ రుసుం వసూలు చేస్తున్నారు. అయితే నేరేడుచర్ల నుండి టోల్ గేట్ ప్రాంతం వరకు కేవలం 5 కిలోమీటర్ల దూరం మాత్రమే ఉంది. నేరేడుచర్ల పట్టణ ప్రజలకు మిర్యాలగూడ తో అనేక సంబంధాలు, ఉద్యోగ, వ్యాపార లావాదేవీలు, రాకపోకలు ప్రతినిత్యం జరుగుతుంటాయి. నిబంధనల మేరకు 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామాల ప్రజలకు టోల్ రుసుము నుండి మినహాయింపు ఇవ్వాల్సి ఉండగా టోల్ గేట్ యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా బలవంతంగా వసూళ్లకు పాల్పడుతుంది. దీంతో నేరేడుచర్ల పట్టణ ప్రజలు పలుమార్లు వివిధ రూపాలలో యాజమాన్యంతో మాట్లాడినప్పటికీ ససేమిరా అనడంతో అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో చేపట్టి డిమాండ్ సాధించుకున్నారు. ఈ రాస్తారోకో లో అఖిలపక్ష నేతలు కొణతం చిన వెంకటరెడ్డి, నాగండ్ల శ్రీధర్, దొండపాటి అప్పిరెడ్డి, బచ్చలకూరి ప్రకాష్, ధూళిపాల ధనుంజయ నాయుడు, చిత్తలూరు పెద్ద సైదులు, జయబాబు, సరికొప్పుల నాగేశ్వరరావు, మర్రు శ్రీనివాసరావు,సైబాల్, ఇంజమూరి వెంకటయ్య, రణపంగ నాగయ్య, యారవ సురేష్, సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి, గుర్రం మార్కండేయులు, బైరెడ్డి జితేందర్ రెడ్డి, పొనుగోటి జంగయ్య, తాళ్ల నరేందర్ రెడ్డి, రాపోలు నవీన్, ఏ లక్ష్మి, చిలక రాజు శ్రీను, మచ్చ శ్రీను, చిట్యాల శ్రీను, చింతమల్ల సైదులు, రమావత్ పాండు నాయక్, గజ్జల కోటేశ్వరరావు,చిన్న పల్లి శ్రీనివాస్, పాల్వాయి కృష్ణమూర్తి,జూలూరు అశోక్, కొత్తా లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. నేరేడుచర్ల పాలకవీడు గరిడేపల్లి ఎస్సైలు రవీందర్ లక్ష్మీ నరసయ్య నరేష్ లు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టి రాస్తారోకో అనంతరం ఇరువైపులా పెద్ద ఎత్తున నిలిచిపోయిన ట్రాఫిక్ క్లియర్ చేశారు.



రాస్తారోకో తో పెద్ద ఎత్తున నిలిచిపోయిన ట్రాఫిక్

## గ్రూప్ 2 లో మెరిసిన గిరిజన తేజం

**నేరేడుచర్ల మార్చి 12 (ఆంధ్రప్ర) :** నేరేడుచర్ల మండలం బూరుగుల తండ గ్రామానికి చెందిన మాలోతు తేజ గ్రూప్2 ఫలితాలలో 512 వ ర్యాంకు సాధించారు.గ్రూపు 2 జనరల్ ర్యాంక్ జాబితాలో లో 512వ ర్యాంక్ ఎస్ టి కేటగిరీలో 20వ ర్యాంక్ సాధించారు.మంచి సర్వీసులో ఉద్యోగం వస్తుందని అయన ఆశిస్తున్నారు. మారుమూల గిరిజన తండాకు చెందిన రాము కుమారుడు తేజ గతంలో రైల్వే శాఖలో లో 2 ఉద్యోగాలు సాధించి ప్రస్తుతం ఎస్ ఎస్ సి సి జి ఎల్ లో ఉద్యోగం చేస్తు గ్రూప్- 2 లో మంచి ర్యాంక్ రావడం గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు.

## ఆరోగ్యకరమైన సమాజం కోసం కృషి చేయాలి

**- బస్తీ దవాఖాన వైద్యాధికారి సాయి**



నేరేడుచర్ల బస్తీ దవాఖానలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి సాయి

**నేరేడుచర్ల మార్చి 12 (ఆంధ్రప్రభ) :** ఆరోగ్యకరమైన సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని నేరేడుచర్ల బస్తీ దవాఖాన వైద్యాధికారి సాయి అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని రామాపురంలో బస్తీ దవాఖానలో నిక్షయ శివిర్ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు. క్షయ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. క్షయ వ్యాధి లక్షణాలు ఉన్నవారి కుటుంబ సభ్యులు, దగ్గు, కళ్లెలో రక్తం పడటం, రాత్రి పూట జ్వరంతో కూడిన చెమటలు రావడం, ఆయాసం, ఆకలి లేక పోవడం, బరువు తగ్గడం, నీరసం వంటి లక్షణాలు ఉంటే వెంటనే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. 23 మందికి స్పుటం, 50 మందికి మధుమేహం, రక్తపోటు తదితర పరీక్షలు చేశారు. వైద్య క్యాంపు ను పీహెచ్ సీ వైద్యాధికారి నాగిని పర్యవేక్షణ చేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు దైద వెంకటేశ్వర్లు, ధనమ్మ, విద్య ల్యాబ్ టెక్నిషియన్ శారదతో పాటు మమత, నర్సయ్య. ఆశాలు విజయరాణి, సరిత, స్వర్ణలత, హాజీమ ఉన్నారు.

## చదువుతోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్



విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ

**హుజూర్ నగర్ టౌన్ మార్చి12 (ఆంధ్రప్రభ) :** హుజూర్ నగర్ పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపు ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు బుధవారం గంజి చంద్రమౌళి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అద్యక్షులు గంజి శివ మాట్లాడుతూ... చదువుతూనే విద్యార్థులకు బంగారు భవిష్యత్ అని, పదవతరగతి వార్షిక పరీక్షలకు విద్యార్థులు క్రమశిక్షణతో ఏకాగ్రతతో సన్నద్ధం కావాలని కోరారు. దాతలు అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎం శ్రీనివాసరెడ్డి, టీపీసీసీ జాయింట్ సెక్రటరీ ఎండి అజీజ్ పాషా, ఎమ్డీఅర్ ప్రిన్సిపల్ నలబోలు భూపాల్ రెడ్డి జక్కుల మల్లయ్య మేదరమెట్ల సుబ్బారావు, కర్నె వెంకటేశ్వర్లు,బొడ్డు గోవిందరావు ముషం సత్యనారాయణ కొండ లింగారావు పుప్పాల రవికుమార్, బెలిగిని హరీష్, యల్లయ్య, సోమేశ్వరరావు పాఠశాల ఉపాద్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్షలు



రిలే నిరాహారదీక్షలు

**హుజూర్ నగర్ టౌన్ మార్చి12 (ఆంధ్రప్రభ) :** మందకృష్ణ మాదిగ గారి ఆదేశానుసారం హుజూర్ నగర్ పట్టణంలో ఎమ్మార్వో కార్యలయం ముందు చేపడుతున్న రిలే నిరాహారదీక్షలు బుధవారం మూడవరోజు కు చేరాయి. ఈ రిలే దీక్షల్లో ఎమ్మార్పీఎస్ నాయకులు రెడపంగు వెంకటేశ్వర్లు, ఎమ్అర్పిఎస్ పట్టణ అధ్యక్షులు చింతిరాల నాగయ్య. నియోజకవర్గ ఇన్చార్జ్ బచ్చులకూర ప్రసాద్. ఎమ్ జె ఫ్ ఉపాధ్యక్షులు ఒగ్గు విశాఖ. మంద వెంకటేశ్వర్లు. మంద నాగరాజు, గుండేపంగు బాబు, సోమపంగు రవీంద్ర. పల్లె క్రాంతి,మెరిగసాయి జానికిరాములు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్షా ఫ్యాడ్లు పంపిణీ




విద్యార్థులకు పరీక్ష ఫాడ్లు, కంపాక్స్ బాక్సులు అందజేస్తున్న దృశ్యం

**నేరేడుచర్ల మార్చి 12 (ఆంధ్రప్రభ) :** నేరేడుచర్ల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు ముడుంబై రామానుజా చార్యులు జ్ఞాపకార్థం ఆయన సతీమణి మంగతాయారు రూ. 10వేల వెచ్చించి అందజేసిన పరీక్షా ఫ్యాడ్లు, కంపాక్స్ బాక్సులు, పెన్నులు, పెన్సిల్స్ ను బుధవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు బట్టు మదు, ఎల్ఎఫ్ఎల్ హెడ్మాస్టర్ మామిళ్ల శ్రీనివాస్ రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి, జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, సభ్యులు చింకుంట్ల పూర్ణ చంద్రారెడ్డి, చిత్రం విశ్వనాధం, తక్కెళ్ళ నాగార్జున, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం : 501, సల్కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన ఋణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై ఋణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు ఋణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు ఋణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 27 మార్చి 2025న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. ఋణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

| క్ర. సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు | తండ్రి/ భర్త లేదా భార్య పేరు | చిరునామా | ఖాతా తెరచిన తేది | చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| 1. | జూబ్లీహిల్స్ | 103942513477 | ఏర్పుల రమ్యశ్రీ | భర్త చింతల కిషన్ తండ్రి గాలయ్య | ఇంటి నెం.3-260, చౌటుప్పల్, రాంనగర్ కాలనీ, భాస్కర్ థియేటర్ వెనుకవైపు యాదాద్రి భువనగిరి, తెలంగాణ 508 252 | 23-10-2024 | 2,06,759.50 |
| 2. | జూబ్లీహిల్స్ | 103942513512 | చింతల కిషన్ | కేరాఫ్ చింతల నర్సింహ | 3-260-5 రాంనగర్, చౌటుప్పల్, యాదాద్రి భువనగిరి తెలంగాణ 508 252 | 25-10-2024 | 1,14,265.68 |

**వేలం తేది : 27 మార్చి 2025న మ॥03.00గం॥లకు**

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్